
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 329 | హైదరాబాద్ | బుధవారం | 14 -08 - 2024 | పేజీలు: 8 | రూ.3/-




## అదానీ-సెబీ బంధం దేశంలోనే

# అతిపెద్ద కుంభకోణం

● హిండెన్‌బర్గ్ ఆరోపణలతో బట్టబయలు ● సెబీ చీఫ్ తొలగింపు డిమాండ్‌తో 22న దేశవ్యాప్త ఆందోళన ● కాంగ్రెస్ పార్టీ నిర్ణయం



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 13:** అదానీ-హిండెన్‌బర్గ్ వివాదం వేడెక్కుతోంది. హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబి చీఫ్ మాధబి పూరి బచ్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 22న దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఆయా రాష్ట్రాల్లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయాల వద్ద నిరసలకు దిగాలని నిర్ణయించింది. అదానీ గ్రూప్ కంపెనీలపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. మంగళవారంనాడిక్కడ జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ విషయాన్ని వెల్లడించారు. 'కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జులు, పీసీసీ అధ్యక్షులతో మంగళవారం సమావేశం జరిగింది.

వివరాలు 2లో




## ఏపి నుంచి తెలంగాణ

# ఉద్యోగుల రిలీవ్

**తెలంగాణ వీణ/అమరావతి,ఆగస్టు 13:** తెలంగాణ స్థానికత ఉన్న ఉద్యోగులను రిలీవ్ చేస్తూ ఏపీ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. విభజన సమయంలో కేటాయించిన 122 మంది నాన్‌గెజిటెడ్ ఉద్యోగులను స్వరాష్ట్రానికి పంపాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.తెలంగాణ అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన ఏపీ ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. రీలీవ్ అయ్యే వారు తమ కేడర్ చివరి ర్యాంక్‌లోనే విధుల్లో చేరతారని వెల్లడించింది.

# బాన్సువాడలోనూ ఉప ఎన్నిక తప్పదు

● పోచారంకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం
● నియోజకవర్గ నేతలతో కెటిఆర్ చిట్‌చాట్



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 13:** బాన్సువాడ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు నందినగర్ నివాసంలో కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడారు. పోచారం శ్రీనివాస్ రెడ్డిని అన్ని రకాలుగా గౌరవించినప్పటికీ పార్టీని వీడటం ఆయనకే నష్టమని కేటీఆర్ చెప్పారు. కార్యకర్తల కష్టం మీద గెలిచి ఆ తర్వాత స్వార్థం కోసం పార్టీని వీడటం కార్యకర్తలను బాధించిందన్నారు. అయితే కష్ట కాలంలో పార్టీకి ద్రోహం చేసిన వాళ్లు ఎంత పెద్ద వాళ్లైనా సరే వదిలిపెట్టేది లేదని వారికి కచ్చితంగా కార్యకర్తలు బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్‌లోకి వెళ్లిన తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డిని కనీసం అడిగిన వాళ్లు కూడా లేని దయనీయ పరిస్థితి వచ్చిందని చెప్పారు.రేవంత్ రెడ్డి పరిపాలన సమర్థత ఏంటో ప్రజలకు తెలిసిపోయిందని? మార్పు పేరుతో జనాన్ని ఏమారుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.


వివరాలు 2లో

## అమెరికాలో భారత నూతన రాయబారిగా వినయ్ మోహన్ క్వాత్రా




**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 13:** అమెరికాలో భారత నూతన రాయబారిగా వినయ్ మోహన్ క్వాత్రా మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం ఆయన భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా ఉన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో పదవీవిరమణ చేసిన తరణ్‌జీత్ సింగ్ సంధు స్థానంలో వినయ్ మోహన్ బాధ్యతలు చేపట్టనున్నారు. తరణ్‌జీత్ సింగ్ సంధు అమెరికా రాయబారిగా 2020 నుండి 2024 వరకు ఉన్నారు.అమెరికాలో భారత నూతన రాయబారిగావినయ్ మోహన్ క్వాత్రాకు స్వాగతం పలకడం ఆనందగా ఉందని చార్జ్ డి అఫైర్స్ శ్రీప్రియ రంగనాథన్ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో పనిచేయడానికి మేమంతా ఉత్సాహంగా ఉన్నామని అన్నారు. వినయ్ మోహన్ క్వాత్రా తన అధికారిక పత్రాలను అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు సమర్పించనున్నారు. 1988 బ్యాచ్‌కి చెందిన ఇండియన్ ఫారెన్ సర్వీసెస్ (ఐఐఎఫ్ఎస్) అధికారి క్వాత్రా ఫ్రాన్స్, నేపాల్‌లోనూ భారత రాయబారిగా ఉన్నారు. ఆ తర్వాత విదేశాంగ కార్యదర్శిగా నియమితులయ్యారు. అమెరికాలోని భారత రాయబార కార్యాలయంలో వాణిజ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

## నా బిడ్డల ప్రాణ త్యాగాలకు ఫలితం దక్కింది: మందకృష్ణ మాదిగ



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 13:** ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలు అర్పించిన వారి త్యాగాలకంటే మన శ్రమ గొప్పది కాదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు.ఎస్సీ వర్గీకరణ కోసం తెలబండ్ల రవి మొట్టమొదట ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. బిడ్డల ప్రాణ త్యాగాలకు ఇవాళ ఫలితం దక్కిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పు అనంతరం మందకృష్ణ మాదిగ మొదటిసారి ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి క్లాక్ టవర్, ప్యాట్నీ, బైబిల్ హౌజ్, ట్యాంక్ బండ్ మీదుగా బషీర్ బాగ్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. క్లాక్ టవర్ వద్ద భారీ గజమాలతో మందకృష్ణ మాదిగను సత్కరించారు. ఎమ్మా ర్పీఎస్ శ్రేణులు దారిపొడవునా టపాసులు కాల్చుతూ.. మిఠాయిలు పంచుకున్నారు.జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సభలో మందకృష్ణ మాట్లాడారు. "ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారాలు రాష్ట్రానికే ఉన్నాయని, వాటిని అమలు చేయాలని చెప్పి సుప్రీం స్పష్టమైన తీర్పు ఇచ్చింది. ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపి సహకరించిన మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు. 30 ఏళ్ల ఉద్యమ ప్రస్థానంలో మా న్యాయమైన పోరాటానికి మీడియా మద్దతిచ్చింది. జాతీయ అంశమైన ఎస్సీ వర్గకరణ కోసం 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేశాం. సుప్రీంకోర్టు ద్వారా మాదిగ జాతి గెలిచిందని స్పష్టంగా అర్థమైంది" అని మందకృష్ణ అన్నారు.





## కేజ్రీవాల్, కవితల కస్టడీ పొడిగింపు

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 13:** ఢిల్లీ మద్యం విధానం కేసులో అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, భారాస ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ కోర్టు పొడిగించింది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టయి ప్రస్తుతం తిహాడ్ జైలులో ఉంటున్న ఈ నేతలిద్దరి కస్టడీని సెప్టెంబర్ 2వరకు పొడిగించింది.గతంలో విధించిన జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో వీరిని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ప్రత్యేక జడ్జి కావేరి బవేజా ఎదుట వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులు హాజరు పరిచారు. జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు.




- త్వరితగతిన భూసేకరణ చేపట్టాలి
- కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతి కుమారి

# ప్రతిష్టాత్మకంగా రీజినల్ రింగ్




## నీటిపారుదల శాఖను గాడిలో పెడుతున్నాం

## హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచుతాం

● మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకుంటాంవిద్యార్థుల మృతిపై పారదర్శక విచారణ ● పెద్దాపుర్ గురుకుల హాస్టల్‌ను సందర్శించిన ఉప ముఖ్యమంత్రి భట్టి



# బాన్సువాడలోనూ ఉప ఎన్నిక తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

బాన్సువాడ ఉప ఎన్నికల్లో కచ్చితంగా పోచారం ను ఓడిస్తామని చెప్పారు. త్వరలోనే ప్రశాంత్ రెడ్డి, ఇతర పార్టీ సీనియర్ నాయకులు సహా తాను బాన్సువాడలో పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. పార్టీని మోసం చేసి నాయకులు వెళ్లిపోయినప్పటికీ కార్యకర్తలు మాత్రం పార్టీ వీడలేదని?బీఆర్ఎస్‌కు కార్యకర్తలే కొండంత అండ అని కేటీఆర్ అన్నారు. ఉప ఎన్నికల్లో కచ్చితంగా పార్టీ మారిన వ్యక్తులకు ప్రజలు బుద్ధి చెబుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. గులాబీ జెండా మీద గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ వీడినా? గ్రామాల్లో పార్టీ కార్యకర్తలంతా బీఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని పార్టీ శ్రేణులు కేటీఆర్‌కు తెలిపారు.

# ప్రతిష్టాత్మకంగా రీజినల్ రింగ్ రోడ్డు

- త్వరితగతిన భూసేకరణ చేపట్టాలి
- కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతి కుమారి



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 13:** హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి, సెప్టెంబర్ రెండవ వారంలోగా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ పూర్తిచేయాలని సంబందిత జిల్లా కలెక్టర్లను ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపై మంగళవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారులు శ్రీనివాస్ రాజు, రెవిన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవిన్ మిట్టల్, అటవీ శాఖ అడిషనల్ సెక్రటరీ ప్రశాంతి, ప్రత్యేక కార్యదర్శి హరిచందన, సంయుక్త కార్యదర్శి హరీష్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, యాదాద్రి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.యస్. శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రాష్ట్రంలో అత్యధిక ప్రాముఖ్యత సంతరించుకున్నదని, ఈ ప్రాజెక్ట్ సంబంధించి వివిధ దశలలో పెండింగ్ లో ఉన్న భూసేకరణ ప్రక్రియ ను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. భూసేరణ నష్ట పరిహారనికి సంబంధించిన అంశంపై ప్రత్యేక దృష్టి సారించి భూములు కోల్పోతున్న రైతులకు న్యాయ పరమైన నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం అందేవిదంగా జిల్లా స్థాయి లో కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలను ఏర్పాటు చేసి భూముల మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కోర్టు కేసుల పై కూడా ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.

# హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచుతాం

- మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకుంటాంవిద్యార్థుల మృతిపై పారదర్శక విచారణ - పెద్దాపుర్ గురుకుల హాస్టల్‌ను సందర్శించిన ఉప ముఖ్యమంత్రి భట్టి



**తెలంగాణ వీణ/జగిత్యాల,ఆగస్టు 13:** పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకనుగుణంగా డైట్ చార్జీలు పెంచడానికి అధికారులతో కమిటీ వేస్తామని, కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత డైట్ చార్జీలను పెంచుతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఇటీవల జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన నేపథ్యంలో పాఠశాలను మంగళవారం డిప్యూటీ సిఎం సందర్శించారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పాలకులు గురుకుల భవనాల నిర్మాణాలకు నిధులను కేటాయించక నిర్లక్ష్యం వహించారని ఆరోపించారు. 2018-19 సంవత్సరంలో గురుకుల పాఠశాల పక్కా భవనాల నిర్మాణం కోసం గత ప్రభుత్వం రూ. 79 కోట్లు కేటాయించిందని, 2019-20 వార్షిక సంవత్సరంలో 70 కోట్ల రూపాయల కేటాయించి సరిపెట్టిందని, 2020-21 వార్షిక సంవత్సరంలో కేవలం 11 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించిందని, 2021-22 వార్షిక సంవత్సరంలో 9 కోట్లు, 2022-23 వార్షిక సంవత్సరంలో ఏడు కోట్లు, 2023 24 వార్షిక సంవత్సరానికి 3 కోట్లు మాత్రమే కేటాయించిందని తెలిపారు. ప్రతి హాస్టల్లో నాణ్యత గల ఆహారం అందించాలని సూచిస్తూ శుచి శుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని గురుకులాల సెక్రటరీకి ఆదేశాలు జారీచేశారు. బాధిత కుటుంబాలకు ఇల్లు లేకుంటే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు వెల్లడించారు. మృతి చెందిన విద్యార్థుల పోస్టుమార్టం నివేదిక రాగానే దాని ఆధారంగా విచారణ జరిపిస్తామన్నారు. పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో నీటి కుంటలు చెత్తాచెదారం లేకుండా ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడానికి టాయిలెట్స్ నిర్మాణం కోసం ఇతర సౌకర్యాలు కల్పించడానికి తక్షణమే రాష్ట్రప్రభుత్వం 50 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు. విద్యార్థుల సంఖ్య కనుగుణంగా పక్కాభవనాలు డార్మెటరీ డైనింగ్ హాల్స్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించిన వెంటనే ఒక్కరోజు ఆలస్యం చేయకుండా నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# హైడ్రాకు అసవరమైన సిబ్బంది కేటాయింపు

- ఆస్తుల రక్షణ కోసం 259మంది సిబ్బంది
- ప్రత్యేకంగా హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు
- చెరువుల పరిరక్షణపై రంగంలోకి దిగిన రంగనాథ్
- కమిషనర్ పనితీరుపై దానం ఆగ్రహం
- తన పనికి అడ్డొస్తున్నాడని విమర్శలు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 13:** గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు, విపత్తు నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా హైదరాబాద్ డిజాస్టర్, రెస్పాన్స్ అండ్ అసెట్స్ కు అవసరమైన ఆఫీసర్లు, సిబ్బందిని ప్రభుత్వం కేటాయించింది. 259 మంది ఆఫీసర్లు,సిబ్బందిని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఒక్క ఐపీఎస్, ముగ్గురు గ్రూప్ 1 స్థాయి ఎస్పీలు,5 మంది డిప్యూటీ స్థాయి సూపరింటెండెంట్లు, 21 మంది ఇన్స్పెక్టర్లు,33 మంది సబ్ ఇన్ స్పెక్టర్లు,5 మంది రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు,12 మంది రిజర్వ్ ఎస్ఐలు, 101 మంది కానిస్టేబుల్స్,72 మంది హోంగార్డ్స్,6 మంది అనలిటికల్ ఆఫీసర్లను కేటాయిస్తూ మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఆదేశాలు జారీ చేశారు. 3500 మంది అవసరమని హైడ్రా కమిషనర్ ప్రభుత్వాన్ని కోరిన సంగతి తెలిసిందే. ఇప్పటికే హైడ్రాకు ఛైర్మన్ గా సీఎం రేవంత్ రెడ్డి, కమిషనర్‌గా రంగనాథ్ ఉన్నారు. 2,500 చదరపు కిలో మీటర్ల పరిధి ఉన్న హైడ్రాకు త్వరలోనే ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటవుతుందని రంగనాథ్ వెల్లడించిన సంగతి తెలిసిందే.. ఈ పోలీస్ స్టేషన్ ద్వారానే ఎస్పోటీ ఏర్పాటు చేసి కబ్జాదారులపై క్రిమినల్ కేసులు పెడ్తామన్నారు. హైడ్రాకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉందని చెప్పారు. పార్క్ స్థలాలను కాపాడే కాలనీ సంఘాలకు మద్దతిస్తామన్నారు. హైడ్రాకు మొత్తం 3,500 మంది సిబ్బంది అవసరమని, త్వరలో రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుందని తెలిపారు. హైడ్రా కింద అసెట్ ప్రొటెక్షన్ తోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కూడా కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న సిబ్బందితో 72 టీమ్స్?ను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఇదిలావుంటే గ్రేటర్‌లో ఆపరేషన్ హైడ్రా కొనసాగుతోంది. మంగళవారం నాడు జీహెచ్ఎంసీలో చెరువులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉప్పల్ నల్లచెరువులో కబ్జాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. చెరువు పర్యవేక్షణకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించ నున్నట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం కమిషనర్ రంగనాథ్‌ను కలసి ఉప్పల్ నల్ల చెరువులో జరుగుతున్న కబ్జాల గురించి వివరించిన విషయం తెలిసిందే. దీంతో రంగనాథ్ మంగళవారం ఉప్పల్లోని ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న, పరమేశ్వర్ రెడ్డి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డితో కలిసి నల్లచెరువును పరిశీలించారు. నల్ల చెరువులో కబ్జాలను, ఆక్రమణలు పూర్తిగా తొలగించడంతో పాటు చెరువు పరిరక్షణ కోసం హైడ్రా పనిచేస్తుందని తెలిపారు. చెరువులను, నాలాలను, ఇతర ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి కబ్జాలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. మరోవైపు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నందగిరి హిల్స్ హుడా లేఔట్ ఘటన నేపథ్యంలో మంగళవారం నాడు ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... రంగనాథ్‌కు కొత్తగా వచ్చిన పదవి ఇష్టం లేనట్టుందన్నారు. అందుకే తనపై కేసు పెట్టారని దానం



తీవ్ర స్వరంతో వ్యాఖ్యానించారు. అధికారులు వస్తుంటారు పోతుంటారు.. కానీ తాను మాత్రం లోకల్ అని పేర్కొన్నారు. నందగిరి హిల్స్ హుడా లేఔట్ విషయంలో అధికారులు అతిగా ప్రవర్తిస్తున్నారని అయ్యారు. ఈ వ్యవహారంలో అధికారులకు ప్రివిలేజ్ నోటీసులు ఇస్తానని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని వార్నింగ్ ఇచ్చారు. అంతేకాదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. హైడ్రా అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నందగిరి హిల్స్ గురుబ్రహ్మ నగర్‌లో పేదల గుడిసెలు కూల్చివేసే అధికారం వారికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. పార్క్ స్థలం అని చెప్పి ఈవీడీఎం వాళ్లు పెద్ద ప్రహరీ గోడ కడుతున్నారని.. బస్తీ వాసులకు దారి లేకుండా ప్రహరీ గోడ ఎలా కడతారు? అని ప్రశ్నించారు. గోడ కట్టొద్దన్నందుకే ఈవీడీఎం అధికారులు తనపై కేసు పెట్టారని దానం తెలిపారు. హైదరాబాద్‌ను హైడ్రా అధికారులకేమీ రాసివ్వలేదని.. ప్రజా సమస్యలపై తన పోరాటం కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తనపై 190 కేసులు ఉన్నాయని.. కేసులకు భయపడే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు.

# నీటిపారుదల శాఖను గాడిలో పెడుతున్నాం

- రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి.. నామమాత్రంగా సాగునీరు
- గత ప్రభుత్వం కమిషన్ల కోసం రీ డిజైన్ చేసింది
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 13:** రాష్ట్రంలో నీటిపారుదల శాఖను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం రూ. 1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి.. నామమాత్రంగా ఆయకట్టుకు సాగునీరు ఇచ్చిందని విమర్శించారు. కమిషన్ల కోసం ప్రాజెక్టులకు పేర్లు మార్చి రీ డిజైన్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని జలసౌధలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్టు 3 పంపులను ప్రారంభించనున్నట్టు తెలిపారు. 2026 ఆగస్టు 15 నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుకు గత ప్రభుత్వం రూ. లక్ష కోట్లు ఖర్చుపెట్టి లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు, సీతారామ ప్రాజెక్టుకు రూ. 7,436 కోట్లు ఖర్చు చేసిన అప్పటి ప్రభుత్వం ఒక్క ఎకరాకీ నీళ్లు ఇవ్వలేదు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా.. కల్వకుర్తి, నె÷-టటెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నీటిపారుదల శాఖకు అధిక ప్రాధాన్యం ఇచ్చి నిధులు కేటాయిస్తున్నాం. భారాస నేతలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. వై.ఎస్.ఆర్ హయాంలో రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టు చేపట్టారు. కానీ, భారాస హయాంలో కమిషన్ల కక్కుర్తి కోసం ఆ ప్రాజెక్టును పక్కన పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వానికి పేరు వస్తుందనే కారణంతో రీడిజైన్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ కాల్వలకు భూసేకరణ కూడా చేయలేదన్నారు ఉత్తమ్. సీడబ్ల్యూసీ పర్మిషన్ తామే తెచ్చామని కేటీఆర్ చెబుతున్నాడు..కానీ.. ఈ రోజు వరకు సీడబ్ల్యూసీ పర్మిషన్ పూర్తి స్థాయిలో రాలేదన్నారు. బీఆర్ఎస్ వి అన్నీ అబద్ధపు ప్రచారాలేనని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేశామన్నారు. సీతారామ మోటర్లు బిగించింది తామేనని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులకు లక్షా 81 వేలు ఖర్చు చేశారని చెప్పారు ఉత్తమ్. బీఆర్ఎస్ పాలనలో ఇరిగేషన్ ను ఆగం చేశారని మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖను గాడిలో పెట్టే పనిలో ఉన్నామన్నారు. కావాలనే ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంలో లక్ష కోట్లు ఖర్చు చేసినా ఎకరాకు నీళ్లియ్యలేదన్నారు. పదేళ్లు తూతూ మంత్రంగా పని చేశారని చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉండి పెండింగ్ ప్రాజెక్టులు కూడా పూర్తి చేయలేదన్నారు. తాము పెండింగ్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఉత్తమ్ చెప్పారు.

# సీతారామతో ఉమ్మడి జిల్లాలో గోదావరి గలగల

- 15న వైరాలో భారీగా సిఎం రేవంత్ సభ
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

**తెలంగాణ వీణ/ఖమ్మం,ఆగస్టు 13:** గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయాలనే సీతారామ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గత ప్రభుత్వం 8 వేల కోట్లతో నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లు పాడవకుండా సద్వినియోగం కోసం తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి వైరా బహిరంగ సభ సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ... ఆగస్ట్ 15న వైరాలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ విజయవంతం చేయాలన్నారు. ఖమ్మం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన సమీక్షించారు. రైతాంగం తలరాత మార్చే సభగా వైరా సభ నిలవనుందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఖమ్మం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. 'నా జీవిత కోరిక సీతారామతో తీరింది' అని అన్నారు. దక్షిణ అయోధ్యకు రైల్వేలైన్ రాబోతుందని.. త్వరలో కొత్తగూడెం విమానాశ్రయం రాబోతుందని వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలోనే భద్రాచలం అభివృద్ధి పూర్తి స్థాయిలో చేస్తామన్నారు. ÷రాజకీయ అసూయతో చేసే విమర్శలను తాను పట్టించుకోనని స్పష్టం చేశారు. రాజకీయ వేధింపులు అరాచకం తన జీవితంలో లేవన్నారు. రాజకీయ విరోధులైన జలగం వెంగళరావు, రజబ్ అలీ ఇతర నేతలను వ్యక్తిగతంగా విమర్శ చేయలేదన్నారు. తాను చేసిన అభివృద్ధి పనులు పార్టీలకతీతంగా స్వాగతిస్తున్నారన్నారు. పదవులు శాశ్వతం కాదని... చేసిన పనులే చరిత్రలో నిలుస్తాయన్నారు. ప్రజల కోసం పనిచేసే నాయకులు ఏ పార్టీలో ఉన్నా అభిమానిస్తాం తప్ప వ్యక్తిగత విమర్శలు చేయనని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.



# అదానీ-సెబీ బంధం దేశంలోనే అతిపెద్ద కుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

అదానీ-సెబీకి సంబంధం ఉన్న హిండెన్‌బర్గ్ వ్యవహారం దేశంలోనే అతిపెద్ద కుంభకోణంగా నిలవ దంపై ప్రధానంగా చర్చించాం' అని కేసీ వేణుగోపాల్ తెలిపారు. ఈ కుంభకోణంలో మోదీ ప్రమే యంపై ఆరోపణలు గుప్పి?స్తూ, ప్రధానంగా తాము రెండు అంశాలపై దేశవ్యాప్త ఆందోళనలకు నిర్ణయి ంచామని చెప్పారు. ప్రధాన మంత్రి పూర్తి ప్రమేయం ఉన్న అదానీ మెగా స్కామ్‌పై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫైనాన్షియల్ మార్కెట్ రెగ్యులేషన్ విషయంలో పూర్తిగా మోదీ రాజీపడ్డారని ఆరోపించారు. నిరసనల్లో భాగంగా ఆయా నగరాల్లోని ఈడీ కార్యాలయాలను ముట్టడిస్తామని తెలిపారు. సెబీ చైర్‌పర్సన్ మాధబి పురి బచ్‌పై ఆగస్టు 10న హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంచలన ఆరోప ణలు చేసింది. అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువను కృత్రిమంగా పెంచేందుకు వినియోగించిన మారిషస్ ఫండ్‌లలో మాధబి పురి, ఆమె భర్తకు వాటాలున్నాయని ఆరోపించింది. దీనిపై బచ్ ఘాటుగా స్పందించారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

## టిపీసీసీ మీడియా కో- ఆర్డినేటర్‌గా చౌదరి గౌడ్



**తెలంగాణ వీణ/కమాన్ పూర్, ఆగస్టు 13:** కాంగ్రెస్ అనుబంధ తెలంగాణ మీడియా, కమ్యూనికేషన్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన కమ్మగోని చౌదరి గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. చౌదరి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం సైనికుల వలే పనిచేసిన ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాంమోహన్ రెడ్డి, ఏఐపీసీ రీసెర్చ్ హెడ్ నవీక, ఇర్ఫాన్, మీడియా కమ్యూనికేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.


## మహిళల భద్రతకై షిటీమ్స్ విద్యార్థులకు అవగాహన సదస్సు



**తెలంగాణ వీణ/మంథని:**మంథని పట్టణంలోని గర్ల్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై మంథని పోలీసు సిబ్బంది అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు . ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగు తుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలకు లోన్ యాప్స్ కు గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని అన్నారు.ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఏ ఎస్ ఐ గాంధీ, షీ టీం సిబ్బంది స్నేహలత ,సురేష్ మంథని పోలీసు సిబ్బంది విద్యార్థులు మరియు కాలేజీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించనున్న ప్రభుత్వ విప్

**- ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ**



**తెలంగాణ వీణ/సిరిసిల్ల** :భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం సిరిసిల్ల జూనియర్ కాలేజి గ్రౌండ్ లో ఆవిష్కరించనున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి జారీ అయిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఘనంగా సీత్‌లా భవాని పండుగ..

**తెలంగాణ వీణ/చిట్యాల, ఆగస్టు 13:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం ఒంటిప్పతండా గ్రామంలో సీత్ లా భవాని పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది బంజారాలు ప్రతి సంవత్సరం తమ ప్రాచీన సాంప్రదాయం నుండి వస్తున్న ఆచారం ప్రకారం బంజారాల ఆరాధ్య దైవలైన దేవతలు మేరమా, సీత్ లా, తులజ భవాని, తో సహా ఏడుగురు దేవతలను గ్రామస్తులందరు పూజించి, కోలాటం ఆడి, ఆనందం గా నృత్యాలు చేసి సంబరంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో.భూక్యా గోపాల్, హాట్కార్ రాములు, భూక్యా రాజు హాట్కార్,రాఖీ,నాయక్, అజ్మీరా లచ్చు నాయక్, భూక్యా స్వామి, భూక్యా, రాజు, బానోత్ రాజు నాయక్, భూక్యా సమ్మయ్య, భూక్య రవి నాయక్, భూక్య జెపాల్‌లు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదు




**తెలంగాణ వీణ/మంథని:** మంగళవారం రోజున పన్నూర్ గ్రామానికి చెందిన ఆడెపు శ్రీకాంత్ అనే బాధితుడుని బిజెపి జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ ఓసిపి 1 హెచ్డి ఓబి కంపెనీలో ఇటీవల బ్లాస్టింగ్ లో గాయపడ్డ కాంట్రాక్ట్ కార్మికుడు అయినా శ్రీకాంత్ ను ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు.సింగరేణిలో పెర్మనెంట్ కార్మికులకు ప్రమాదం జరిగితే సింగరేణి అధికారులు బలరాం నాయక్ డైరెక్టర్ ఏజిఎంలు వారికి న్యాయం చేస్తున్నారు. పర్వాలేదు కానీ కాంట్రాక్టు కార్మికులకు ఒక న్యాయమా అని వారు ప్రశ్నించారు. కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహించడం తగదని ఆయన అన్నారు. కంపెనీలో జరుగుతున్న ప్రమాదాలు మరియు నిర్లక్ష్య ధోరణి వల్ల కాంటాక్ట్ కార్మికుడికి కళ్ళు పోయే పరిస్థితి ఏర్పడిందని అతనికి మెరుగైన వైద్యం అందించడంలో ఓబి కంపెనీ నిర్లక్ష్యం స్పష్టంగా తెలుస్తుందని అన్నారు. సింగరేణి అధికారులు కూడా దీనికి స్పందించకుండా ఓబి కాంట్రాక్టర్లు చేస్తున్న అరాచకాలను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల వైఖరి చూస్తుంటే అసలు దీంట్లో అంతర్యం ఏమిటని ఆయన సింగరేణి అధికారులని సూటిగా ప్రశ్నించారు. సింగరేణిలో హెచ్డి కంపెనీలో జరుగుతున్న ప్రమాద విషయాలను బొగ్గు గనుల శాఖ కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి గారికి దృష్టికి తీసుకువెళ్తామని ఆయన అన్నారు. ఇంత భారీ ప్రమాదం జరిగి కళ్ళు పోయే పరిస్థితి ఏర్పడినప్పటికీ ఏ అధికారి కూడా ఇంతవరకు కనీసం స్పందించడం లేదు అని అన్నారు.సింగరేణి సిఎండి బలరాం నాయక్ ఇక్కడ ఘటనా స్థలాన్ని బాధితుడిని సందర్శించక పోవడం కనీసం ఆర్ జి త్రీ అధికారులు కూడా శ్రీకాంత్ని పరామర్శించకపోవడం బాధాకరం అని ప్రశ్నించారు. కాంటాక్ట్ కార్మికులకి హైదరాబాదులో కార్పొరేట్ హాస్పిటల్ మెరుగైన వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.అతని కుటుంబానికి 50 లక్షల రూపాయలు డిపాజిట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల నిర్లక్ష్యం పట్ల స్థానిక అధికారులు సింగరేణి అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రామగిరి మండలం బిజెపి అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్,పట్టణ శాఖ అధ్యక్షుడు తీగల శ్రీధర్, వారితోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**- ఉపా తహసీల్దార్‌కు డిజెఎఫ్ రామగిరి మండల జర్నలిస్టుల వినతి**

**తెలంగాణ వీణ/రామగిరి:** డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు మనసాని కృష్ణారెడ్డి,రాష్ట్ర అధ్యక్షుడు మోటాపలుకుల వెంకట్ ఆదేశాల మేరకు రామగిరి మండలం డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి కుమార్ మరియు ఉపాధ్యక్షుడు కన్నూరి రాజు ఆధ్వర్యంలో రామగిరి డిజేఎఫ్ జర్నలిస్టులు మంగళవారం రోజు స్థానిక రామగిరి నాయబ్ తహసీల్దార్ యజ్ఞంభట్ల మానస కి వినతి పత్రం అందజేశారు.వినతి పత్రం లో అక్రిడేషన్ తో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ఇంటి స్థలం తో పాటు ఇంళ్ల స్థలాలు కేటాయించాలని,విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రయివేట్ స్కూల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వాలని,అక్రమ కేసుల నుండి రక్షణ కలిపించాలని నాయబ్ తహసీల్దార్ కు ఇచ్చిన పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు కన్నూరి రాజు, ప్రధానకార్యదర్శి బోయిని ప్రసాద్, కోశాధికారి పెయ్యాల రమేష్,సభ్యులు సిద్ధం ప్రదీప్ కుమార్,దాసరి భరత్,ఐలి సాయి కృష్ణ మరికొందరు పాత్రికేయులు పాల్గొన్నారు.




# ఆర్ఎంపీ డాక్టర్లు వారి పరిధి మేరకు వైద్యం చేయాలి

**- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- డిఎంఎచ్ఓ డాక్టర్ కళావతి**

**తెలంగాణ వీణ/మహబూబాబాద్,ఆగస్ట్13:**మానుకోట జిల్లా వ్యాప్తంగా కొంతమంది ఆర్ ఎంపీ డాక్టర్లు నిబంధనలు అతిక్రమించి వద్య సేవలు అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అలాంటివారిపై ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ డిఎంఎచ్ఓ కళావతి భాయి ఆర్ఎంపీ డాక్టర్లను హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని ప్రభుత్వ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆమె అన్నారు.ప్రైవేట్ ధవాఖానల్లో అధిక ఫీజులతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తారు కాబట్టి ప్రభుత్వ దవాఖానలో నాణ్యమైన సేవలు అందిస్తూ వారి వారి రోగాలకు కావలసిన (మెడిసిన్)మందులు కూడా ఫ్రీగా ఇస్తారని తెలియచేశారు.ఆర్ ఎంపీ డాక్టర్లు ప్రథమ చికిత్స మాత్రమే చేసి వారిని ప్రభుత్వ దవాఖానకు పంపించాలని,అలా కాకుండా నిబంధనలకు అతిక్రమించిన వారిపై ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.అలాగే జిల్లాలోని ప్రజలందరు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలని వర్షాకాలంలో విష జ్వరాలు వచ్చే ప్రమాద ముంటుంది కాబట్టి మనం నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చేతులను ప్రతి గంటకు ఒక్కసారి పరిశుభ్రంగా కడుక్కోవాలని, ఇంటి పరిసరాల్లో మురికి గుంటలు,వాడకంలో లేని పాత్రలు,త్రాగి పడేసి కొబ్బరి బొండాలు ఇంటి పరిసరాల్లో ఉంచుకోకూడదని తెలియచేశారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

**- ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**తెలంగాణ వీణ/వైరా,ఆగస్ట్13:** ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్, వైరా పట్టణంలో సీఎం సభాస్థలిలో చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.సభ వేదిక,వాహనాల పార్కింగ్, హెలీప్యాడ్, బ్యారీకెటింగ్ ఏర్పాట్ల పట్ల అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు.పర్యటనలో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.అధికారులు వారికి కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. పార్కింగ్ స్థలాలు, ప్రవేశం మార్గం, నిష్క్రమణ మార్గాల్లో ఏలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. డయాస్ పై ప్రోటోకాల్ లో తప్పిదాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య,జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్



విక్రమ్ సింగ్,అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్,శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
జనరల్
బుధవారం 14 ఆగస్టు 2024


# చెట్ల పెంపకంతోనే పర్యావరణ సమతుల్యత..

**- అసేజ్ విశ్వవిద్యాలయ విద్యార్థులను అభినందించిన పివి ప్రభాకర్ రావు..**

**తెలంగాణ వీణ/ఉప్పల్:** చెట్లు ప్రగతికి మెట్లు, చెట్ల పెంపకంతోనే పర్యావరణ సమతుల్యత ఉంటుందని మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు తనయుడు పివి ప్రభాకర్ రావు అన్నారు. మంగళవారం అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆసేజ్ వరల్డ్ మిషిన్ సొసైటీ చర్చ్ ఆఫ్ గాడ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు, అంతర్జాతీయ సేవా స్వచ్ఛంద గ్రూపు నేరేడ్మెట్ లోని ట్రీ పార్కు వద్ద చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పివి ప్రభాకర్ రావు మాట్లాడుతూ అంతర్జాతీయ యువజన దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 12న జరుపుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం పట్ల యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఇష్టానుసారం చెట్లు నరకడం వల్ల ప్రస్తుతం ప్రపంచం గ్లోబల్ వార్మింగ్ ప్రమాదంలో పడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత రోజుల్లో చెట్లు నరకడం వలన నీరు గాలి కాలుష్యం అవుతున్నాయని ఆయన అన్నారు. సహజ వనరులు తగ్గిపోవడంతో పాటు కాలుష్య సమస్యలు



పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అసేజ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు చేస్తున్న ఇలాంటి సంఘసేవ కార్యక్రమాలను ఆయన అభినందించారు. అసెజ్ దక్షిణ కొరియా విద్యార్థులు ముఖ్యఅతిథిగా వచ్చిన పీవీ ప్రభాకర్ రావు ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ తనుగుల జితేందర్ రావు లను వారు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అసేజ్ విశ్వవిద్యాలయ విద్యార్థులు, సంస్థ ప్రతినిధులు, హైదరాబాద్ పట్టణం అసేజ్ విద్యాలయ విద్యార్థులు, సీ.ఎస్.పి ఇన్స్పెక్టర్, అధికారి సల్మాన్ రాజ జిహెచ్ఎంసి మల్కాజిగిరి అధికారి మహేశ్వర్,



జిహెచ్ఎంసి అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగులను రిలీవ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల ఆర్షం వ్యక్తం చేసిన తెలంగాణ ఉద్యోగుల సంఘం..

**- సీఎం చంద్రబాబు నాయుడు సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు...**

**తెలంగాణ వీణ/ఓయూ:** తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తర్వాత తెలంగాణ కు చెందిన ఉద్యోగులు కొందరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తూ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకొని పనిచేయడం జరుగుతున్నది. వారు స్వరాష్ట్రానికి తీయనుకోని రావలసినదిగా వారి సమస్యలను వివరిస్తూ తెలంగాణ ఉద్యోగుల సంఘము తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలకు పలుమార్లు విన్నవించడం జరిగినది. ఆలస్యం జరిగినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ లో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఉద్యోగులను రిలీఫ్ చేస్తూ జి . ఓ.ఎం ఎస్. నెం. 1412, తేదీ. 11.08.2014 ఉత్తర్వులు జారీ చేయడం. ఆలస్యంగా నైనా తెలంగాణ కు చెందిన ఉద్యోగులను రిలీవ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల ఇందుకు చొరవచూపిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ఉద్యోగుల సంఘము ధన్యవా దములు తెలియచేస్తున్నది. ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఉద్యోగులను కూడా రిలీఫ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం కూడా ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా తెలంగాణ ప్రభుత్వాన్ని తెలంగాణ ఉద్యోగుల సంఘం కోరుతున్నది.జోనల్ స్థాయి మల్టీజోనల్ స్థాయి మరియు జిల్లాస్థాయిలలో పనిచేస్తున్న ఉద్యోగులను వారి స్థానికత ప్రకారం, కోరిక మేరకు వారి రాష్ట్రాలకు పంపించుటకై తగిన ఉత్తర్వులు ఇవ్వవలసిన దిగా తెలంగాణ ఉద్యోగుల సంఘము రెండు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరుతున్నది. ఇట్లు ఏ. పద్మాచారి, హొనారారి ఛైర్మన్, మఠం రవీంద్ర కుమార్ అధ్యక్షులు, సి. హెచ్ హరీష్ కుమార్ రెడ్డి, ప్రధానకార్యదర్శి, పవన్ కుమార్ గౌడ్ సలహాదా రుడు, ఎన్. నర్సింగ్ రావు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు జాకబ్,పి. కృష్ణారావు ఉపాధ్యక్షులు , సురేందర్, కిషోర్ కుమార్, జి. మహేష్ కుమార్, బోరెదా ప్రవీణ్ కుమార్, పి. పరమేష్ ఇతర తెలంగాణ ఉద్యోగులు సంఘము బాద్యులు మరియు సభ్యులు.

# విద్యార్థులు లక్ష్యం వైపు దృష్టి పెట్టాలి..

- ఘనంగా మోషన్ కళాశాల ఫ్రెషర్స్ వేడుకలు
- కష్టంగా కాదు.. ఇష్టంగా చదవాలి
- చదువుకున్న కాలేజీకి అతిథిగా రావాలి
- సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి. వి. లక్ష్మీనారాయణ
- మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్








**తెలంగాణ వీణ/హనుమకొండ, ఆగస్టు 13 :** విద్యా ర్థులు లక్ష్యం వైపు దృష్టి పెట్టి విజయం సాధించే దిశగా ముందుకు సాగాలని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి. వి.లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో మోషన్ జూనియర్ కాలేజ్ ప్రెషర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. సెలబ్రేషన్స్ కు ముఖ్య అతిథిగా సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి. వి.లక్ష్మీనారాయణ హాజరై ప్రసంగించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి అప్పులు తెచ్చి మంచి కళాశాలలో జాయిన్ చేయిస్తుంటారని, దాన్ని విద్యార్థులు గుర్తుంచుకొని ఎప్పటికప్పుడు తమను తాము మెరుగు పరుచుకుంటూ మంచి ఫలితాలు సాధించాలని కోరారు. విద్యార్థుల ఏకాగ్రతను దెబ్బతీసేందుకు అనేక సాధనాలు మనకు అందుబాటులో ఉన్నాయని వాటిలో ముఖ్యంగా మొబైల్ దానిని విద్యార్థులు రెండు సంవత్సరాలు పక్కకు పెట్టాలని సూచించారు. విద్యార్థులు తమతో తామే పోటీ పడుతూ ఇంతకు ముందు కంటే మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు తమ నేర్చుకునే దానిని కష్టంగా కాకుండా ఇష్టంగా నేర్చుకోవాలని, ఇష్టంగా నేర్చుకుంటే లక్ష్యాన్ని చేరుకోవడం సులభం అవుతుంది అన్నారు. టైం అనేది చాలా ముఖ్యమైనది ఏదైనా విషయం పైన




పదివేల గంటలు శ్రద్ధ పెట్టగలిగితే దానిని సాధించడం చాలా సులువు అవుతుంది కాబట్టి విద్యార్థులు ఈ రెండు సంవత్సరాలలో 10,000 గంటలు తమ లక్ష్యం కోసం పనిచేసేలా కృషి చేయాలి అన్నారు. స్నేహితులను ఎన్నుకోవడంలో కూడా మంచి స్నేహితులను ఎంచుకోవాలి, ఎవరివల్ల అయితే మన విలువ పెరుగుతుందో వారిని ఎంచుకొని పరీక్షలను పండుగలాగా చూడాలి, పరీక్షలు అంటే భయపడకుండా ఇష్టంగా సెలబ్రేట్ చేసుకునే విధంగా ఉండాలన్నారు. నిద్ర అనేది విద్యార్థులకు చాలా ముఖ్యం కనీసం ఏడు గంటలైనా నిద్రపోవాలి రోజులో అరగంటైనా ఫిజికల్ ఎక్సర్సైజ్ చేయాలని సూచించారు. ఫిజికల్ ఎక్సర్సైజ్ చేయడం వల్ల శరీరం మెదడు రెండు ఉత్తేజపరిచి ఉత్సాహంగా మారుతామన్నారు. ఎప్పుడూ విద్యార్థుల మార్కులను అందరి ముందు డిస్ప్లే చేయకుండా వ్యక్తిగతంగా పిలిచి మాట్లాడాలని అధ్యాపకులకు సూచించారు. మనం పుట్టిన ప్రాంతం మనల్ని కన్న తల్లిదండ్రులు గొప్పగా చెప్పుకునే స్థాయికి ఎదిగి మనం చదువుకున్న కళాశాలకే ముఖ్యఅతిథిగా హాజరయ్యే విధంగా మారాలి అన్నారు. మన సంతకం ఆటోగ్రాఫ్ గా మారేలా కృషి చేయాలని అన్నారు. కళాశాల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ రెండు సంవత్సరాలు ఎవరైతే కష్టపడతారో వారు విజయం సాధించి ఉన్నత లక్ష్యాలను చేరుకొని జీవితాంతం చాలా ఆనందంగా గడుపుతారని ఎవరైతే ఈ రెండు సంవత్సరాలు ఎవ్వరు ఎంజాయ్ చేస్తారో వారు జీవితాంతం కష్టపడాల్సి వస్తుందని, అందుకోసం ఈ రెండు సంవత్సరాలు విద్యార్థులు లక్ష్యాన్ని సాధించడం కోసం ప్రయత్నించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.కాలేజీ డైరెక్టర్స్ చిర్ర గణేష్, శరత్, పేరుమాండ్ల అనిల్, కాలేజీ కోటా అధ్యాపకులు అనుజ్ కపూర్, సాహిల్ కత్యాల్, మోహన్ మంగళం, ప్రదీప్ పట్కార్, దమన్, అవినాష్, సురేందర్, కాలేజీ సిబ్బంది మురళి, రమేష్, సాగర్, రాజు, శశి, శివ, అరుణ్, రవళి, అరుణ, శిల్ప, మమతలు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ జోనల్ కమిషనర్‌కు కార్పొరేటర్ రాజ్యలక్ష్మి వినతి



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** వినాయక నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ ప్రధాన బస్సు రహదారి రోడ్డు, శివనగర్ లోని మిగిలిన బాక్స్ డ్రైనేజీ పనులకు, మరి కొన్ని రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయాలనిసికింద్రాబాద్ జోనల్ కమిషనర్ కు వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి వినతి పత్రం అందజేశారు.. మంగళవారం వీటికి సానుకూలముగా ZC స్పందించి సమస్యలు త్వరగా పరిష్కారానికి హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.అలాగే, వినయకనగర్ కు చెందిన ఈస్ట్ ఆనందబాగ్ కమ్యూనిటీ హాల్లును, మల్టీలెవెల్ స్పోర్ట్స్ కాంప్లెక్సుగా తీర్చిదిద్దాలని, ఎస్ ఎన్ డి పి ఫేస్ 2 లొ వినాయక్ నగర్లో నాలలను అభివృద్ధి చెయ్యాలి , డి ఇ తో మాట్లాడి, పూర్తి చెయ్యాలని ఆదేశాలు ఇచ్చారు.

## బంగ్లాదేశ్ హిందువులపై అత్యాచారాలు ఆపాలంటూ ర్యాలీ...






**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** ఆనందబాగ్ X రోడ్స్ నుండి మల్కాజ్గిరి X రోడ్స్ వరకు బాంగ్లాదేశ్ హిందువులపై అత్యాచారాలు ఆపాలంటూ మల్కాజిగిరి బిజెపి నాయకులు, మల్కాజ్గిరి ప్రజానీకం స్వచ్ఛందంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వి. హెచ్. పి జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్, మౌలాలి కార్పొరేటర్ సునీతా, వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి,గీతా మూర్తి, దేవదాస్, ఉడుత నవీన్, కారణం గోపి, చారీ, చంద్రశేఖర్ యాదవ్,నాగరాజ్ ,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రయోజనాలను పొందే విధంగా సహకారం అందిస్తా..

**తెలంగాణ వీణ,హనుమకొండ, ఆగస్టు 13:** పవర్ లూమ్ నేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వ ప్రయోజనాలను పొందే విధంగా సహకారం అందిస్తాని వరంగల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుధవారం మడికొండ టెక్స్ టైల్ పార్కులో గ్రీన్ టెక్నాలజీ ఆవిష్కరణ వర్క్ షాప్ కమ్ అడాప్షన్ కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. సిడ్బీ, సిఐపి కింద అందించే కార్యక్రమాల్లో నేత కార్మికులు పాల్గొని ఉత్తమ పద్ధతులను అవలంబించాలని ఎంపీ సూచించారు. నేత కార్మికులకు సంబంధించిన తన మాటలను కవిత రూపంలో కూడా వ్యక్తపరిచారు. టెక్టైల్స్ పార్క్ నందు పవర్ లూమ్ క్లస్టర్ సూరత్, సోలాపూర్ నుంచి వచ్చి ఇక్కడ వర్క్ నిర్వహిస్తున్న వారికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకునే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం స్మృతి, ప్రొఫెసర్ పద్మనాభం, అధ్యక్షుడు స్వామి, అధ్యక్షుడు శ్రీరాములు, తో నేత కార్మిక సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





బుధవారం 14 ఆగస్టు 2024
తెలంగాణ వీణ
హైదరాబాద్

# మూసాపేట్‌లో తీరంగా ర్యాలీ

**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** మీ రక్తాన్ని నాకు ఇవ్వండి, ఈ దేశానికి స్వతంత్రం తీసుకొస్తానని యువతకు ఇచ్చిన సందేశంతో యువతలో స్వాతంత్ర్య ఉద్యమ కాంక్షను రగిలించి స్వాతంత్ర్యాన్ని వచ్చేలా చేసిన మహానుభావుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు కార్పొరేటర్ మహేందర్, మూసాపేట్ డివిజన్ లో మూసాపేట్ చౌరస్తా నుండి జనతా నగర్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతోమంది వీరులు వారి ప్రాణాలని పణంగా పెట్టి భారతదేశ స్వతంత్రాన్ని సాధించారన్నారు,అందులో ఆజాద్ హింద్ ఫౌజ్ పేరుతో ఆర్మీ ని స్థాపించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్, ఆనాడు మీ రక్తాన్ని నాకు ఇవ్వండి, ఈ దేశానికి స్వతంత్రం తీసుకొస్తానని యువతకు ఇచ్చిన సందేశం ఎంతోమంది యువకులలో ఉద్యమ కాంక్షను రగిలించి, వారి లో జాతీయ భావాలను రగిలించి జాతీయవాదులుగా తీర్చిదిద్ది నాటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించి ఈ దేశానికి స్వతంత్రాన్ని సాధించారన్నారు, చంద్రశేఖర్ ఆజాద్ , భగత్ సింగ్, సుకుదేవ్ రాజ్ గురు, వీర సావర్కర్, బాలగంగాధర్ తిలక్, సర్దార్ వల్లభాయ్ పటేల్, గాంధీజీ, తాంతియాబై తోపే, లాలా



లజపతిరాయ్ ఇలా చెప్పుకుంటూ పోతే అనేకమంది, ఈ దేశ స్వతంత్రం కోసం పాటు పడ్డారని, వారి చరిత్రలను ఇప్పుడున్న యువకులు విద్యార్థులు ప్రతి ఒక్కరూ చదివి స్ఫూర్తిప్రాయులుగా తయారు కావాలన్నారు, 1857 మొదటి స్వాతంత్ర ఉద్యమం నుండి 1947 ఆగస్టు 15 వరకు, సుమారు ఆరున్నర లక్షల మంది ఈ దేశ స్వతంత్రం కోసం ప్రాణాలర్పించారని అన్నారు, కాబట్టి విద్యార్థులు బాగా చదివి ఈ దేశాన్ని ప్రపంచ పటంలో అగ్రగామిగా నిలపెట్టేందుకు ,అన్ని రంగాలలో మనం ముందుండాలని, ఈ దేశ బాగు కోసం మనమందరం



ముందుండాలని అని విద్యార్థులకు సూచించారు. ఈ ర్యాలీకి సహకరించిన పంచశీల స్కూల్ యాజమాన్యానికి,బాలుర ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు బిజెపి నాయకులు డాకయ్య , శైలేష్, ఐలయ్య యాదవ్, శేఖర్ గుప్తా,కిషోర్ , డి శ్రీనివాస్,రవి గౌడ్, మహిళా నాయకులు సద్గుణ రెడ్డి , విజయ భవాని, శోభరాజన్ , జానకి రాజేశ్వరి బాలామణి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ ఈ సాయి బీజేవైఎం మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

---

# కూకట్‌పల్లి ఫిష్ మార్కెట్‌లోని అవకతవకలను బయటపెట్టిన బండి

**- షాపుల్లో వేలకు వేలు వసూలు చేస్తున్న బినామీలు - గంగపుత్ర,ముదిరాజ్ కమ్యూనిటీలకు షాపులు కేటాఇస్తాము: బండి రమేష్**

**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ డివిజన్ లో, ఫిష్ మార్కెట్ లో గల అవకతవకల పరిషీలించిన కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ,ఫిష్ మార్కెట్ పూర్తిగా కలియ తిరిగి, ప్రతి ఒక్కరి నుంచి వివరాలు సేకరించారు, పేరుకి 86 షాపులు ఉన్నప్పటికి లోపల నడిచేవి 30 షాపులు మాత్రమే, అవి కూడా సంబంధించిన గంగపుత్రులు , పల్లె కార్లు ,మత్స్యకారులు కాకుండా వేరే కమ్యూనిటీ వారు అసోసియేషన్ లో ఉండటం, ముస్లిం, కమ్మ కాపు వారు ఆ షాపులలో అలాట్మెంట్ పేర్లు ఉండటం, గంగపుత్రులకు జరుగుతున్న అన్యాయం మీద బండి రమేష్ అక్కడ అసోసియేషన్ వారిని. జి హెచ్ ఎం సి అధికారులున్ని నిలదీశారు, జిహెచ్ఎంసి కి రావాల్సిన రెంట్ అమౌంట్ ఏవరికీ వెళ్తుందని ఏ ఈ ని అడగడం జరిగింది, అవి వారికి రాకుండా ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టే ప్రయత్నం జరుగుతుందని , పేపర్లో షాప్ రెంట్ 1500 నుంచి 2000 ఉండగా, దానికి బినామీలుగా ఉన్న



15 వేల నుంచి 20 వేలు రెంటల్ బాహాటంగా వసూలు చేస్తున్నారని , ఏకంగా ఒక టిఆర్ఎస్ నాయకుడు అయితే ఫిష్ మార్కెట్ కు సంబంధించిన షాపు మొత్తాన్ని, టిఫిన్ సెంటర్ కి 25 వేల కి ఇవ్వడం జరిగింది, ఇవన్నీ బండి రమేష్ దృష్టికి రావడంతో సంబంధిత అధికారులకు దీన్ని తెలియజేసేరు, వెంటనే ఈ పాత అసోసియేషన్ రద్దు చేయాలని, బినామీలుగా ఉన్న ఇతర కులాల వారినితొలగించాలని వ చేప్పారు, గంగ పుత్రులు, ముదిరాజులు, మత్స్యకారులు లేక ఎస్టీ ఎస్టీలు కాని వారందరినీ వెంటనే షాపులు ఖాళీ చేయించాలని, అధికారులకి తెలియజేశారు, అలాగే అర్హులైన గంగపుత్రులు ముదిరాజ్



ఉపకులాల వారికి పేద బడుగు బలహీన వర్గానికి ఇక్కడ షాపులలో అవకాశం కల్పిస్తానని వారందరికీ హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మాజీ కూకట్పల్లి అధ్యక్షులు షేరి సతీష్ రెడ్డి . డివిజన్ ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం ఫణీంద్ర, డివిజన్ ఉపాధ్యక్షులు దిండి అరవిందరేడ్డి.రాజు ముదిరాజ్ మేకల మైకల్. లుంగీ రాజు. రవి. సంజీవ రావు. పొడుగు అప్పారావు. రంగా స్వామి. గంధం రాజు. కొప్పిశెట్టి దినేష్.సంతోష్.కొమ్ము బాబు.బి బ్లాక్ రేష్మ. సంధ్య.డివిజన్ ప్రెసిడెంట్ రజిత. జోజమ్మ. యమున. రాజ్యలక్ష్మి. మాక్దుమ్. శివ చౌదరి. బాబ్జి. బచ్చుమల్లి. వెంకటేశ్వర్ రావు. గిరి. అది బాబు తదితరులు పాల్గొన్నారు.

---

# ఓయూలో ఘనంగా “మా వాటా మాకే” పుస్తకావిష్కరణ

**- కామారెడ్డి బిసి డిక్లరేషన్ ను తక్షణం అమలు చేయాలి: డా.ఎల్చల దత్తాత్రేయ**

**తెలంగాణ వీణ/ఓయూ:** ప్రముఖ సాహితీవేత్త,రచయిత, తెలంగాణ సాంస్కృతిక శాఖ మాజీ చైర్మన్,జూలూరి గౌరీ శంకర్ రచించిన “మా వాటా మాకే” పుస్తకాన్ని ఓయూ జేఏసీ అధ్యక్షులు బీసీ విద్యార్థి సంఘాల జేఏసి చైర్మన్ డా. ఎల్చల దత్తాత్రేయ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు,ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తలుగా ఓయూ కంట్రోలర్ ప్రో.రాములు,ప్రో. కాసిం, ప్రొ. వివేకవర్ధన్ ఆర్ట్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ప్రో.బీరవేన రామ్ షెఫర్డ్,ప్రో.కొండ నాగేశ్వరరావు,ప్రో.చలమల వెంకటేశ్వర్లు, ప్రో.అశోక్,ప్రో.శ్రీనివాస్,ప్రో రఘు పాల్గొని ప్రసంగిస్తూ చట్టసభల్లో,స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమ మాటా నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు,జూలూరి గౌరీ శంకర్ గారు తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమానికి రచయితగా సాహితీవేత్తగా అలుపెరుగని పోరాటం చేశారు బహుజనుల హక్కుల కోసం బీసీల రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఎన్నో పుస్తకాలు రచించారు చట్టసభల్లో బీసీల వాటా, స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లు బీసీల హక్కుల సాధన కోసం ఎన్నో వ్యాసాలు రాస్తూ ఈ వర్గాల చైతన్యానికి దోహదం చేస్తున్న మహాకవి జూలూరి గౌరీ శంకర్ ఈయన కలం నుండి జాలువారిన “మా వాటా మాకే” పుస్తకాన్ని ప్రతి ఒక్క బీసీ బిడ్డ చదవాలని, ఇన్ని సంవత్సరాలుగా బీసీలకు జరుగుతున్న అన్యాయాలను తెలుసుకోనీ తమ హక్కుల సాధనకు



పోరాటం చేయాలని పిలుపునిచ్చారు,ఈ సందర్భంగా డా.ఎల్చల దత్తాత్రేయ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో బీసీల పాత్ర గణమైనది, అధికార కాంగ్రెస్ పార్టీ,సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం 100 రోజుల్లో బీసీలకు స్థానిక సంస్థల్లో 23% ఉన్న రిజర్వేషన్లను 42% నికి కులజనగణన చేసి బీసీల వాట తేల్చి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు, ప్రతి ఒక్క బీసీ బిడ్డ ఈ పుస్తకాన్ని తప్పక చదవాలని సూచించారు.ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్ ఎన్ శంకర్,మండ్ల రవి,భారీ అశోక్,నిరంజన్ యాదవ్, సుధాకర్ మాదిగ, ఓయూ ఉద్యోగ సంఘ నాయకుడు వెంకట్ ముదిరాజ్,బీసీ విద్యార్థి సంఘాల నాయకులు,ఎల్చల వంశీకృష్ణ,రమణ,రఘు,అవినాష్, నవీన్,నాగేష్,సతీష్ పెద్ద సంఖ్యలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

---

# హిజ్రాలు బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు

**- కుషాయిగూడ ఇన్స్పెక్టర్ అంజయ్య**



**తెలంగాణవీణ/కాప్రా:** కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలనీలు బస్తీలలో జరిగే శుభకార్యాలు గృహప్రవేశాలు వేడుకలు పలు ప్రారంభోత్సవాలల్లో హిజ్రాలు బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కుషాయిగూడ ఇన్స్పెక్టర్ అంజయ్య హిజ్రాలను హెచ్చరించారు. మంగళవారం కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో సీఐ అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో హిజ్రాలు వాళ్ల గురువులు చర్లపల్లి కాలనీల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిజ్రాలు వాళ్ల గురువులకు కౌన్సిలింగ్ నిర్వహించి కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో భవిష్యత్తులో చిన్నపాటి శుభకార్యమైన పెద్దదైన నిర్వాహకులు ఇష్టం తోటి ఇచ్చిందే తీసుకోవాలి కానీ ఇళ్లలోని మహిళలను పిల్లలను బంధువులను భయభ్రాంతులకు గురిచేసేలా బూతులు తిడుతూ బట్టలు విప్పి వెకిలి చేష్టలతో అక్రమ వసూళ్లకు పాల్పడడం ఆపేయాలని సిఐ హిజ్రాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు పద్మారెడ్డి , ఎస్ ఏ రహీం ,కొండూరి మురళి పంతులు పురుషోత్తం రెడ్డి, షాబాద్ దామోదర్ రెడ్డి డాక్టర్ కుమారస్వామి చిన్న దుర్గారెడ్డి రాజు నవీన్ విజయ సుజాత శ్రీనివాస్ శివ లు పాల్గొన్నారు.

# బికాన్ఎడ్, ప్రజ్యోత్వ సౌజన్యంతో ఇంగ్లీష్.. మ్యాథమెటిక్స్ సులభతర పుస్తకాల పంపిణీ



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఇంగ్లీష్,మ్యాథ్స్ విద్యను బట్టి పట్టే పద్ధతిలో కాకుండా సులభతరమైన పద్ధతిలో విద్యను విద్యార్థులకు నేర్పినట్లైతె వారికి భవిష్యత్తులో కూడా మర్చిపోకుండా గుర్తుంచుకునే విధంగా ఉంటుందని బికాన్ ఎడ్ డైరెక్టర్ స్రవంతి , మేనేజింగ్ డైరెక్టర్ సాయిచంద్, ప్రజ్యోధ్వ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వసుందర లు తెలిపారు. వెస్లీ కో -ఎడ్యుకేషన్ హై స్కూల్ ఎస్ఎస్ఎస్ యువసేన ఆధ్వర్యంలో బికాన్ ఎడ్, ప్రజ్యోత్వ వారి సౌజన్యం తో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, మాథ్స్ సాఫ్ట్ స్కిల్స్ బుక్స్ ను పంపిణీ చేశారు. చిన్న తనం నుండి విద్యార్థులకు ఇంగ్లీష్ ,మాథ్స్ అంటే ఒక రకమైన భయం ఉంటుంది, ఆ భయాలను తొలగించి సులభ పద్ధతిలో వారు నేర్చుకుంటున్నామా అనే విధంగా కాకుండా ఆడుతూ పాడుతూ వారికి విద్యను అందిస్తాము. ఇలాంటి విద్యను అందించడానికి తోడ్పడిన టువంటి విద్యాసంస్థలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ యువసేన అధ్యక్షులు సంతోష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కొన్నే సంపత్, వెస్లీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# హిందువులపై దాడులను తీవ్రంగా ఖండించిన రామకోటి






**తెలంగాణ వీణ/సిద్ధిపేట్ జిల్లా:** బాంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం నాడు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ హిందూ సంఘాల ఆధ్వర్యంలో జై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ తీశారు.ఈ ర్యాలీలో పాల్గొన్న శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ ప్రపంచంలో హిందువులకు రక్షణ కరువైందన్నారు. హిందువులకు అన్ని విధాల రక్షణ కల్పించాలని డిమాడ్ చేశారు. హైదవ సోదరులు యెలగందుల రాంచంద్రం, పనిధర్ శర్మ, దూబకుంట ప్రభాకర్, గంగిశెట్టి ఉమేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ బంద్ విజయవంతం..

## - బీజేపీ నాయకులు వినోద్ కుమార్




**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ బంగ్లాదేశ్ లో హిందువులపై, హిందూ దేవాలయాలపై దాడికి నిరసనగా హిందూ ఐక్యవేదిక పిలుపుమేరకు గజ్వేల్ పట్టణ కేంద్రంలో వాణిజ్య, వ్యాపార, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ ను పాటించాయి, పట్టణంలో ప్రధాన వీధుల గుండా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పాదయాత్రతో ర్యాలీ నిర్వహించారు, బంగ్లాదేశ్ లో ,హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని భారతదేశంలో కూడా హిందువులపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని వారు తెలిపారు, ఈ బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి హిందూ ఐక్యవేదిక నాయకులు గజ్వేల్ బిజెపి నాయకులు వినోద్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారు మహేష్, నాగులు, హైదవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట మాజీ యంపిటిసి, కాంగ్రెస్ సినియర్ నాయకురాలు గడ్డమీది ముత్యాలమ్మ గుండెపోటుతో మృతి





**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** కాంగ్రెస్ పార్టీ మహిళా మాజీ యంపిటిసి, నాయకురాలు పార్టీ కోసం ఎన్నో సేవలుచేస్తూ.. ప్రజా సమస్యల పట్ల పోరాడుతూ. సేవాభావంతో వృద్ధులకు ఎన్నో సేవలు చేశారు. కాంగ్రెస్ పార్టీ లో మంచి పేరున్న నాయకురాలు ముత్యాలమ్మ... ఆమే హఠాన్మరణంతో వార్త తెలిసిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శ్రద్ధాంజలి ఘటించారు.. పార్టీ కి తీరని లోటని పేర్కొన్నారు.. మున్సిపల్ చైర్మన్ సుధా హేమెందర్ నివాళు లర్పించిన అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముత్యాలమ్మ అంత్యక్రియలు రేపు యాదగిరిగుట్ట గుండ్లపల్లి లో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

# గీత కార్మికులు వృత్తిలో ప్రమా దాలను నివారించడానికి రక్షణ కవచం సేఫ్టీ మోకులపై అవగాహణ సమావేశం..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదాద్రి భువనగిరి జిల్లా యాద గిరి పల్లి కాటమయ్య గుడి వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు వృత్తిలో ప్రమాదాలను నివారించడానికి యాదాద్రి భువనగిరి జిల్లాలో మొదటగా ఎంపిక కాబడిన కల్లుగీత కార్మికు లకు ఇవ్వనున్న కంటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకులతో తాటి చెట్లను ఎక్కే పద్ధతిని. ప్రమాదాలు నివారించడానికి సేఫ్టీ మోకును ఎలా వాడాలో వారికి శిక్షణ ఇచ్చిన అధికారులు సమావేశం నిర్వ హించారు. జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ సైదులు.బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి పి.యాదగిరి. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు బొలగాని జయరాములు . ఆలేరు మోత్కూర్ భువనగిరి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు దీపిక. రవి చంద్ర రెడ్డి. నరేందర్. స్థానిక



సొసైటీ అధ్యక్షులు సీస కృష్ణ గౌడ్ గుట్ట పట్టణ నాయకులు మచ్చ నరసింహ గౌడ్. సంఘం నాయకులు పరకాల అంజయ్య బత్తిని



బిక్షం. నరసింహ.వెంకటేష్ తోటరాజు జిల్లాలోని వివిధ మండ లాలగీత కార్మికులు. ఎక్సైజ్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రఘునాథపురం పాఠశాలలో డ్రగ్స్ సైబర్ క్రైమ్‌పై అవగాహణ సదస్సు: ఏసిపి రమేష్ కుమార్

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పట్టణ పరిధి రఘునాథపురం గ్రామంలోని జడ్.పి.యచ్ పాఠశాలలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో డ్రగ్స్ అండ్ సైబర్ క్రైమ్ పై అవగాహణ సదస్సు.. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఏ.సి.పి.రమేష్ కుమార్ మాటలాడుతూ.. డ్రక్స్ అండ్ సైబర్ క్రైమ్ పై ఆవాగహన తో విద్యార్థులు అప్రామాత్తంగా వుండలని కోరుతూ గంజాయి మత్తు పదార్థాలు దూరంగా వుంటు చదువు పై శ్రద్ధ చూపాలనీ ఒక మంచి పొదిషన్ లో వుంటే సమాజంలో మీకు మంచి గుర్తిపు వస్తుందని మరియు సైబర్ క్రైమ్ పై ఫోన్ ఓ.టి.పి.కానీ ఆఫర్స్ వచ్చాయని మీ ఫోన్ కి లింక్ వచ్చింది ఓపెన్ చేయని అడుగుతే చాలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎవరన్నా డబ్బులు కాజేస్తే వెంటనే 193 కి కాల్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో బిర్లా ఫౌండేషన్ కోఫౌండర్ బిర్ల శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి మంచి వాతావరణంలో విద్యను అభ్యసించాలని ఉన్నత స్థాయి చేరుకోవాలని అదేవిధంగా క్రీడల పట్ల ఎంతో శ్రద్ధగా ఉండాలని యాంటీ సైబర్ క్రైమ్ విషయంలో జాగ్రత్త వహించాలని పిల్లలకు దిశా నిర్దేశం ఇవ్వడం జరిగింది మరియు రఘునాథపురం గ్రామంలో చదువుకునే రోజుల్లో నేను ఇక్కడ ట్యూషన్ కోసం




సైకిల్‌పై వచ్చి సంధిల జనార్దన్ అమరలింగం సార్ వద్దకు వచ్చినం అని గుర్తుచేస్తూ రఘునాథపురం గ్రామంనికి అన్ని విధాలు గా సహాయసహకారాలు వుంటాయని తెల్పారు గ్రామా ల్లోని సి.సి.కెమెరాలు పనిచేయకుండా నిరుపయోగంగా ఉన్నవా టిని వైర్ లెస్సు విధానం తో పునప్రారంభం చేయుటకు తను సహకరిస్తునని తెల్పారు పాఠశాలలో విద్యార్థులకు 15 ఆగస్టు సందర్బంగా క్రీడల బహుమతులు తనవంతుగా ఇవ్వనున్నట్టు తెల్పారు.రురల్ సి.ఐ. కొండలరావు యాదగిరిగుట్ట టౌన్ సి.ఐ.



రమేష్ రాజపేట యస్.ఐ. ఉపేందర్ పోలీస్ సిబ్బది వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు బల్లయదేశ్ మరియు గ్రామ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంట గౌడ్ మరియు జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందము చింతపండు శ్రీనివా స్ సి.యచ్. శ్రీధర్ మధుకర్ కిరణ్ చల్లురుచిన్నపోచయ్య పల్లెసం తోష్ కలకుట్ల సంపత్ బత్తెము అశోక్ దొంకేన భాస్కర్ బల్ల మహేష్ గోలి కిరణ్ కటకం ప్రశాంత్ కటకం శివ బింగి రాజు బల్ల హరీష్ గ్రామంలోని యువకులు అందరూ కలిసి పాల్గొన్నారు.

# కాప్రాలో విచ్చల విడిగా వెలుస్తోన్న షెడ్ల నిర్మాణాలు....

## - చోద్యం చూస్తోన్న అధికారులు - చక్రం తిప్పుతోన్న చోట నేతలు...





**తెలంగాణవీణ/కాప్రా:** కాప్రా సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విచ్చలవిడిగా బారీషెడ్ల నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదనే ఆరోపనలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు, ప్రజా ప్రతినిధుల అండదండలతోనే బారీ షెడ్ల నిర్మాణాలు వెలుస్తోన్నాయనే ఆరోపనలున్నాయి. ఇక్కడి షెడ్ల నిర్మాణాలను అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాప్రా కందిగూడ సమీపంలో, పద్మశాలి టౌన్షిప్, గాంధీనగర్, గురురాఘవేంద్రకాలనీ తదితర ప్రాంతాల్లో షెడ్ల నిర్మాణాలు జోరుగా వెలుస్తున్నాయి. అయితే వీటిలో కొన్ని షెడ్ల నిర్మాణాలకు చోటా నేతలే కీలకంగా మారి అన్ని తామే చూసుకుంటామంటూ చక్రం తిప్పుతున్నారు. అధికార పార్టీ నాయకులే అక్రమ నిర్మాణాలకు, బారీ షెడ్లకు అండగా నిలుస్తున్నాడనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా వెలుస్తోన్న షెడ్లపై తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



# మోడీ ఇచ్చిన పిలుపు మేరకు హర్ గర్ తిరంగా ఇంటి ఇంటికి జాతీయ జెండా..

## - బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** తెలంగాణ ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరించి మనలో ఉన్న జాతీయ భావాలను తెలియజేస్తూ భారతమాతాకి వందనం సమర్పిస్తూ... ఎందరో మహానుభావులు త్యాగాల వల్ల వచ్చిన స్వాతంత్ర్యం.స్వాతంత్రానికి చిహ్నంగా జాతీయ జెండాను ప్రతీ ఇంటి మీద ప్రతి వాడలో, వీధి వీధినా ఎగరవేయడం మన గర్వకారణమని బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ అన్నారు.ప్రాంతాలు, మతాలు వేరు అయిన మనమందరం భారతీయులం.... ఇదొక గొప్ప అవకాశం కాబట్టి ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరించి గర్వంగా భారత్ మాతా కీ జై .. జైహింద్ జై తెలంగాణ ... చెప్పుకుందాం.ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగరేద్దాందేశం పట్ల మనకున్న గౌరవాన్ని చాటుకుందాం ఆగష్టు 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతీ ఇంటి పై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేద్దాం, స్వరాజ్యం కోసం మన స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలను మన భావి తరాలకు అందిద్దాం. ప్రతి ఒక్కరు ప్రొఫైల్ పిక్చర్ గా త్రివర్ణ పతాకం పెట్టుకోవాలి. ప్రతి ఒక్కరు గుడ్ మార్నింగ్ బదులుగా జై హింద్ అని పలకరించుకోవాలి బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ అన్నారు.

69 TV తెలుగు
తెలంగాణ వీణ
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# 20 బంతుల్లో 5 వికెట్లు..



ఇంగ్లండ్‌లో జరిగిన హండ్రెడ్ లీగ్‌లో న్యూజిలాండ్ పేసర్ టిమ్ సౌథీ మెరుపు దాడితో అందరి దృష్టిని ఆకర్షించాడు. బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో బర్మింగ్‌హామ్ ఫీనిక్స్, ట్రెంట్ రాకెట్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ట్రెంట్ రాకెట్స్ జట్టు టిమ్ సౌథీ ధాటికి తడబడింది. డేంజరస్ బౌలింగ్‌తో దాడి చేసిన టిమ్ సౌథీ కేవలం 20 బంతుల్లో 13 డాట్ బాల్స్ వేశాడు. 12 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు కూడా తీశాడు. సౌథీ గట్టి ధాటికి ట్రెంట్ రాకెట్స్ జట్టు 100 బంతుల్లో 118 పరుగులు చేసింది. 119 పరుగుల సులువైన లక్ష్యంతో బరిలోకి దిగిన బర్మింగ్‌హామ్ ఫీనిక్స్ తరపున ఓపెనర్ బెన్ డకెట్ 30 పరుగులు చేయగా, లియామ్ లివింగ్‌స్టోన్ 30 పరుగులతో అజేయంగా నిలిచాడు. జాకబ్ బెతెల్ 93 బంతుల్లో అజేయంగా 38 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. దీంతో బర్మింగ్‌హామ్ జట్టు 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ ఓటమితో ట్రెంట్ రాకెట్స్ జట్టు హండ్రెడ్ లీగ్ నుంచి నిష్క్రమించింది. ఇప్పటి వరకు ట్రెంట్ రాకెట్ 7 మ్యాచ్‌లు ఆడగా 3 మ్యాచ్‌లు గెలిచి 4 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. దీని ద్వారా, 2024 హండ్రెడ్ లీగ్ నాకౌట్ దశకు చేరుకోవడంలో విఫలమైంది.ఇరు జట్లు:ట్రెంట్ రాకెట్స్ (ప్లేయింగ్ %శ×%): టామ్ బాంటన్ (కీపర్), అలెక్స్ హేల్స్, జో రూట్, టామ్ అల్సోప్, రోవ్‌మన్ పావెల్, ఇమాద్ వాసిమ్, లూయిస్ గ్రెగొరీ(కెప్టెన్), క్రిస్ గ్రీన్, జాన్ టర్నర్, ల్యూక్ వుడ్, సామ్ కుక్.బర్మింగ్‌హామ్ ఫీనిక్స్ (ప్లేయింగ్ %శ×%): బెన్ డకెట్, మోయిన్ అలీ(కెప్టెన్), జామీ స్మిత్(కీపర్), లియామ్ లివింగ్‌స్టోన్, డాన్ మౌస్లీ, జాకబ్ బెథెల్, బెన్నీ హెూవెల్, సీన్ అబాట్, ఆడమ్ మిల్నే, టిమ్ సౌతీ, క్రిస్ వుడ్.

# భవిష్యత్తులో ఒలింపిక్స్‌లో మరిన్ని పతకాలు సాధించాలి



పారిస్ ఒలింపిక్స్ 2024లో దేశ పతాకధారిగా నిలవడం గర్వించదగ్గ విషయమని పిస్టల్ షూటర్ మను భాకర్ అన్నారు. పారిస్‌లో రెండు పతకాలు సాధించిన భారత పిస్టల్ షూటర్ మను భాకర్ ఒలింపిక్స్‌లో మరిన్ని పతకాలపై కన్నేసింది. పతకాలు సాధించేందుకు తాను ఎంతో కష్టపడ్డానని చెప్పారు. భవిష్యత్తులో తాను ఒకే ఒలింపిక్స్‌లో రెండు కంటే ఎక్కువ పతకాలు సాధించగలిగితే అది గొప్ప అని పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తే.. భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రదర్శన చూపించగలం.. తద్వారా భవిష్యత్తులో భారత్‌కు మరిన్ని ఒలింపిక్ పతకాలు సాధించాలని కోరుకుంటున్నానని మను భాకర్ చెప్పారు. 22 ఏళ్ల మను ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయురాలిగా నిలిచింది. ఆమె మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత.. మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లలో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి కాంస్య పతకాలను సాధించింది. ఆమె 25 మీటర్ల పిస్టల్‌లో స్వల్ప తేడాతో కాంస్యం గెలుచుకోలేకపోయింది. కాగా.. పారిస్ ఒలింపిక్స్ ముగింపు వేడుకలో వెటరన్ హాకీ గోల్ కీపర్ పిఆర్ శ్రీజేష్‌తో కలిసి మను భారతదేశ పతాకధారిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మను భాకర్ మాట్లాడుతూ.. "ఇది జీవితంలో ఒకసారి జరిగే అనుభవం" అని చెప్పింది. దీనిని తాను ఎప్పటికీ గుర్తుంచుకుంటానని తెలిపింది. శ్రీజేష్ భయ్యాతో తనకు చాలా మంచి అనుబంధం ఉందని.. ఆయన తనకు చిన్నప్పటి నుంచి తెలుసని చెప్పారు.. అతను చాలా స్నేహపూర్వకంగా, సహాయకారిగా.. మర్యాదగా ఉంటాడని పేర్కొంది. అలాగే పారిస్ ఒలింపిక్స్ ముగింపు కార్యక్రమంలో శ్రీజేష్ తనకు మంచి సపోర్ట్ అందించాడని చెప్పుకొచ్చింది. ఇదిలా ఉంటే.. మను భాకర్ మూడు నెలల విరామం తీసుకోవాలని నిర్ణయించుకుంది. దీంతో ఆమె అక్టోబర్‌లో జరగనున్న ప్రపంచకప్‌కు దూరంగా ఉంటుంది. ఆమె కోచ్ జస్పాల్ రాణా మాట్లాడుతూ.. ఆమె మూడు నెలల విరామం తీసుకుంటున్నందున అక్టోబర్‌లో జరిగే ప్రపంచకప్‌లో ఆడే అవకాశం లేదన్నారు. ఆమె చాలా కాలంగా కష్టపడుతోంది కాబట్టి ఇది సాధారణ విరామం అని అన్నారు. కాగా.. అక్టోబర్ 13 నుంచి 18 వరకు ఢిల్లీలో షూటింగ్ ప్రపంచకప్ జరగనుంది. అయితే.. 2026లో జరిగే ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్‌లో పాల్గొంటుందని జస్పాల్ తెలిపారు.

# పారాలింపిక్స్ ముందు భారత్‌కు షాక్..

**- స్వర్ణ పతక విజేతపై 18 నెలల నిషేధం!**



2024 పారిస్ పారాలింపిక్స్‌కు ముందు భారత్‌కు భారీ షాక్ తగిలింది. టోక్యో పారా ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత, భారత బ్యాడ్మింటన్ క్రీడాకారుడు ప్రమోద్ భగత్‌పై సస్పెన్షన్ వేటు పడింది. డోపింగ్ నిరోధక నిబంధనలను ఉల్లంఘించినందుకు 18 నెలల పాటు సస్పెన్షన్ విధిస్తున్నట్లు బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ (బీడబ్ల్యూఎఫ్) ప్రకటించింది. దీంతో 2024 పారిస్ పారాలింపిక్స్‌కు ప్రమోద్ దూరం కానున్నాడు. టోక్యో పారాలింపిక్స్ పురుషుల సింగిల్స్ ఎస్ఎల్3 కేటగిరీలో ప్రమోద్ గోల్డ్ మెడల్ గెలిచాడు. 'బ్యాడ్మింటన్ ప్లేయర్ ప్రమోద్ భగత్‌ను 12 నెలల వ్యవధిలో మూడుసార్లు డోపింగ్ పరీక్షకు హాజరుకావాలని కోరాం. ఒక్కసారి కూడా అతడు హాజరుకాలేదు. తాను రాలేకపోవ డానికి గల కారణాలను వెల్లడించడంలో విఫలమయ్యాడు. నిబంధనలు ఉల్లంఘించినందుకు కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఆఫ్ స్పోర్ట్ (కాస్) డోపింగ్ నిరోధక విభాగం ఈ ఏడాది మార్చి 1 ప్రమోద్‌ను స్పెండ్ చేసింది. తన సస్పెన్షన్ ఎత్తివేయాలని కాస్‌ను ప్రమోద్ కోరాడు. దానిని 29 జూలై 2024న కాస్ కొట్టివేసింది' అని బీడబ్ల్యూఎఫ్ ఓ ప్రకటనలో పేర్కొంది.

# థోర్ప్ ఆత్మహత్య చేసుకోలే.. అతడి మృతికి కారణమిదే..!

ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ గ్రాహమ్ థోర్ఫ్ మృతిపై అనుమానాలు తలెత్తుతున్నాయి. కొందరేమో ఆయనది సహజమరణం చెప్పగా.. కాదు కాదు ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన భార్య అమంద షాకింగ్ కామెంట్స్ చేసింది. తాజాగా న్యాయ విచారణలో థోర్ప్ గురించిన ఓ సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. ఆయన ఓ రైలు ప్రమాదంలో కన్నుమూశాడని బ్రిటన్ మీడియాకు కోర్టు తెలిపింది. దాంతో, అందరూ షాక్ అవుతున్నారు."సర్రేలో థోర్ప్ ఒక రైలు ప్రమాదంలో ప్రాణాలు విడిచాడు. ఎషెర్ రైల్వే స్టేషన్‌లో ఆయనను రైలు ఢీకొట్టింది. దాంతో, ఆయన అక్కడే మృతి చెందాడు' అని మంగళవారం సర్రేలోని కార్నర్స్ కోర్టు వెల్లడించింది. ఇక బ్రిటన్ ట్రాన్స్‌పోర్ట్ పోలీస్ అధికారి ఒకరు మాట్లాడుతూ .. 'మాకు ఎషెర్ రైల్వే స్టేషన్ నుంచి ఆగస్టు 4 ఉదయం 8:26 గంటలకు ఓ ఫోన్ వచ్చింది.



# కోహ్లీ రూ. 30 కోట్లకు పైగా అమ్ముడుపోతాడు

**- వేలం నిర్వాహకుడు హ్యూ ఎడ్మిడెస్ కీలక వ్యాఖ్యలు**



ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో చాలాసార్లు వేలం నిర్వహించిన ప్రముఖ వేలం నిర్వాహకుడు హ్యూ ఎడ్మిడెస్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రపున ఆడుతున్న విరాట్ కోహ్లీ 2025 ఐపీఎల్ వేలంలోకి వస్తే.. అతను ఈజీగా 30 కోట్ల రూపాయలకు పైగా పొందగలడని హ్యూ ఎడ్మిడెస్ చెప్పారు. కాగా.. విరాట్ కోహ్లి తన కెరీర్ ప్రారంభం నుండి ఐపీఎల్‌లో ఆర్సీబీ తరపున ఆడుతున్నాడు. ఆ జట్టు కూడా అతనిని ప్రతీసారి రిటైన్ చేసుకుంటుంది. కాగా.. విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు వేలంలో పాల్గొనలేదు. ఐపీఎల్ 2008లో కూడా అతన్ని %ఖ%19 డ్రాఫ్ట్ నుండి ఆర్సీబీ సొంతం చేసుకుంది. అప్పటి నుండి.. అతను ఆర్సీబీ తరుపునే ఆడుతున్నాడు. ఫ్రాంచైజీ కూడా అతనిని వదిలిపెట్టడం లేదు. అయితే.. 17 సీజన్లలో ఆ జట్టు ఒక్క టైటిల్ కూడా సాధించలేకపోయింది. కానీ ఇప్పటికీ జట్టు విరాట్ కోహ్లీపై నమ్మకం ఉంచుకుంది. ఇప్పటివరకూ ఆర్సీబీ ఇతర ప్లేయర్లను వదిలేసినా.. విరాట్‌ను అస్సలు వదిలిపెట్టలేదు. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు కూడా ఆర్సీబీ విరాట్‌ను రిటైన్ చేస్తుంది. క్రిక్‌బ్లాగ్‌కి చెందిన అరవింద్ కృష్ణన్‌తో హ్యూ ఎడ్మిడెస్ మాట్లాడుతూ.. విరాట్ కోహ్లీ వేలంలోకి వస్తే అతను రూ. 30 కోట్లకు పైగా పొందగలడని చెప్పారు. 'విరాట్ కోహ్లీని వేలంలో ఉంచడం అతిపెద్ద గౌరవంగా భావిస్తున్నానని.. ధరను బట్టి చూస్తే రూ. 30 కోట్లకు పైగా పలుకుతాడని భావిస్తున్నాను'. అని అన్నారు. ప్రస్తుతం ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా విరాట్ కోహ్లీ నిలిచాడు. లీగ్ చరిత్రలో 8000 పరుగులు చేసిన తొలి బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 38.67 స్ట్రైక్ రేట్‌తో 132 పరుగులతో 8004 పరుగులు చేశాడు. టోర్నీ చరిత్రలో విరాట్ 7 సెంచరీలు, 55 హాఫ్ సెంచరీలు సాధించాడు.

# నదీమ్‌పై కాసుల వర్షం.. ఒలింపిక్ స్వర్ణంతో దరిద్రం పరార్

ఒలింపిక్స్‌లో పాకిస్థాన్ జెండాను సగర్వంగా ఎగురవేసిన అర్షద్ నదీమ్ స్వదేశంలో హీరో అయ్యాడు. స్వదేశంలో ఈ బడిసె వీరుడు సన్మానాలు, సత్కారాలతో బిజీ అయిపోయాడు. విశ్వ క్రీడల్లో స్వర్ణంతో చరిత్ర సృష్టించిన జావెలిన్ త్రోయర్‌పై కాసుల వర్షం కురుస్తోంది. ఇప్పటికే పాక్ ఆటగాడు కోటి ఆఫర్ చేయగా.. పాక్ - అమెరికన్ వ్యాపారవేత్త అలీ షెకానీ సైతం ముందకొచ్చి నదీమ్‌కు సుజికీ ఆల్టో కారును బహుమతిగా ఇస్తానన్నాడు.తాజాగా పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మర్యమ్ షరీఫ్ ఒలింపిక్ విజేతకు రూ.3 కోట్లు ప్రకటించింది. అంతేకాదు విశ్వ క్రీడల్లో అతడు నెలకొల్పిన రికార్డుకు గుర్తుగా 92.97 అంకెల నంబర్ ప్లేట్‌తో ఉన్న కారును ఆమె బహుమతిగా ఇచ్చింది.



# బాక్సర్లకు విదేశీ కోచ్.. ఈ అర్హతలు ఉంటే చాలు..!

పారిస్ ఒలింపిక్స్‌లో భారత బాక్సర్ల బృందం తీవ్రంగా నిరాశపరిచింది. ఆరుగురిలో ఏ ఒక్కరు కూడా పతకం గెలవలేక పోయారు. దాంతో, భవిష్యత్ పోటీలను దృష్టిలో పెట్టుకొని భారత బాక్సింగ్ సమాఖ్య కీలక నిర్ణయం తీసుకుంది. విదేశీ కోచ్‌లను నియమించేందుకు సిద్దమైంది. మంగళవారం బీఎఫ్ఏ విదేశీ కోచ్‌లను ఆహ్వానిస్తున్నట్టు ప్రకటన విడుదల చేసింది.'భారత బాక్సింగ్ సమాఖ్య జాతీయ జట్టు కోసం విదేశీ కోచ్‌లను వెతుకు తోంది. ఎంపికైనవాళ్లు నాలుగేండ్ల పాటు సేవలు అందించాల్సి ఉంటుంది. లాస్ ఏంజెల్స్‌లో 2028లో జరుగబోయే ఒలింపిక్స్, ఆసియా క్రీడలు, కామన్‌వెల్త్ క్రీడలు.. ఇతర పోటీల్లో భారత బాక్సర్లు అత్యుత్తమ ప్రదర్శన చేయాలనేది మా ఉద్దేశం.




GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# గూగుల్‌ను అడిగితే నా గురించి చెబుతుంది

**- మీడియా సమావేశంలో షారూఖ్ సరదా వ్యాఖ్యలు**

బాలీవుడ్ హీరో షారుక్ ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సొంతం చేసుకున్నారు. తాజాగా 77వ లోకార్నో ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్ఠాత్మకమైన పార్డో అల్లా కెరియరా అవార్డును అందుకొని అందరి దృష్టినీ ఆకర్షించారు. స్విట్జర్లాండ్ వేదికగా ఈ ఈవెంట్ జరిగింది. అక్కడి మీడియాతో మాట్లాడుతూ షారుక్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటున్నాయి. 'నా గురించి తెలియక పోతే గూగుల్‌ను అడగండి. అది ఏం చెబుతుందో విని నన్ను ప్రశ్నలు అడగండి' అని షారుక్ సరదాగా అన్నారు. ఈ వ్యాఖ్యలపై గూగుల్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో స్పందించింది. మీరు కింగ్ అనే అర్థం వచ్చేలా కిరీటం ఎమోజీని పోస్ట్ చేసి షారుక్‌ను ట్యాగ్ చేసింది. దీనిపై అభిమానులు ఆసక్తికర కామెంట్స్ చేస్తున్నారు. 'సినీ పరిశ్రమకు మీరు కింగ్' అని ఓ నెటిజన్ కామెంట్ చేయగా.. 'మీరు కింగ్ అని గూగుల్‌కు కూడా తెలుసు' అని మరో అభిమాని అన్నారు. ఈ ఈవెంట్‌లో షారుక్ మాట్లాడుతూ.. దక్షిణాది చిత్రపరిశ్రమపై ప్రశంసలు కురిపించారు. 'సౌత్ ఇండస్ట్రీలో ప్రతిభావంతులైన వారున్నారు. గొప్ప కథలను తెరకెక్కిస్తున్నారు. భారతీయ సినీ రంగంలో గొప్ప సూపర్ స్టార్‌లు చాలా మంది సౌత్ నుంచి వచ్చిన వారే. అక్కడి వారితో కలిసి నేను పనిచేశాను. ఎక్కువ మంది దర్శకులతో కలిసి వర్క్ చేయాలని ఆసక్తిగా ఉన్నాను. ఎందుకంటే సౌత్ ఇండస్ట్రీ ఎప్పుడూ ప్రత్యేకమే. మణిరత్నం దర్శకత్వంలో 'దిల్‌సే'లో నటించాను. ఇంతకు మించి నాకు ఇంకేం కావాలి. 'బాహుబలి', 'ఆర్‌ఆర్‌ఆర్', 'జవాన్' వంటి చిత్రాలు ఇండియన్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి. భారీ బ్జడెట్ చిత్రాలను రూపొందించడంలోనూ దక్షిణాది పరిశ్రమ ముందుంటుంది' అని చెప్పారు. చిత్ర




పరిశ్రమకు ఆయనందించిన సేవలకుగాను షారుక్ పార్డో అల్లా కెరియరా అవార్డును అందుకున్నారు. ఇలాంటి గౌరవాన్ని పొంది చరిత్ర సృష్టించిన మొదటి భారతీయ నటుడిగా షారుక్ ఖాన్ నిలిచారు. సినిమాల విషయానికొస్తే.. సుజోయ్ ఘోష్ దర్శకత్వంలో షారుక్ 'కింగ్'లో నటించనున్నారు.

# రిలీజ్‌కు రెడీ అవుతున్న సరిపోదా శనివారం

టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నానినటిస్తోన్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం' వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. గ్యాంగ్‌లీడర్ ఫేం ప్రియాంక అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని ఆగస్టు 29న విడుదల చేస్తున్నారు. కాగా విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. కాగా ట్రైలర్ టైంను గుర్తు చేస్తూ నాని హంగామా షురూ అంటూ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎక్స్‌లో నయా లుక్ ఒకటి షేర్ చేసింది. ఈ లుక్ చూసిన అభిమానులు ట్రైలర్ ఎప్పుడెప్పుడొస్తుందా..? అని తెగ ఎదురుచూస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఆఫీసులో నాని.. డ్యూటీ లో ప్రియాంకా మోహన్ చాట్‌లో ఉన్న స్టిల్స్ షేర్ చేశారని తెలిసిందే.. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోన్న ఈ మూవీలో ఎస్‌జే సూర్య కీలక పాత్ర పోషిస్తున్నాడు. జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.






# కమిటీ కుర్రోళ్ళు నిర్మాతగా నీహారిక సక్సెస్

**- అభినందనలు తెలుపుతున్న సినీ ప్రముఖులు**



నిర్మాతగా వ్యవహరించిన తొలి సినిమా కమిటీ కుర్రోళ్ళుతోనే విజయాన్ని అందుకున్నారు నిహారిక. 16 మంది కొత్త నటీనటులతో 'కమిటీ కుర్రోళ్ళు' ను నిర్మించారు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. దీంతో సినీ సెలబ్రిటీలు ఆమెకు శుభాకాంక్షలు చెబుతున్నారు. తాజాగా రామ్ చరణ్ ఈ సినిమాను ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. 'నిహారిక.. ఘన విజయాన్ని సాధించినందుకు అభినందనలు. ఈ విజయానికి నువ్వు అర్హురాలివి. నీ టీమ్‌తో కలిసి నువ్వు పడిన కష్టం.. నీ కృషి, అంకిత భావం నిజంగా స్ఫూర్తిదాయకం. 'కమిటీ కుర్రోళ్ళు'లో భాగమైన అందరికీ అభినందనలు. ముఖ్యంగా ఈ కథకు జీవం పోసిన దర్శకుడు యదు వంశీకి ప్రత్యేక అభినందనలు' అని పేర్కొన్నారు. తాజాగా దర్శకధీరుడు రాజమౌళి కూడా ఈ టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే హీరో నానితో పాటు.. సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్, స్టార్ డైరెక్టర్‌లు నాగ్ అశ్విన్, క్రిష్, సుకుమార్‌లు 'కమిటీ కుర్రోళ్ళు' టీమ్‌ను అభినందించారు. నూతన దర్శకులు, నటీనటులను ప్రోత్సహించాలని, కొత్త కథలను ప్రేక్షకులకు చేరువ చేయాలనే ఉద్దేశంతో నటి నిహారిక దీన్ని నిర్మించారు. గ్రామీణ నేపథ్యంలో సాగే విభిన్నమైన కథతో వంశీ దీనిని రూపొందించారు. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ మూవీ సినీప్రియుల ఆదరణను సొంతం చేసుకుంది. ఈ విజయం పై నిహారిక మాట్లాడుతూ.. తాను జీవితంలో ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాల్లో నిర్మాతగా మారడం ఒకటన్నారు.

# శ్రీదేవి జయంతి రోజు

**- శ్రీవారిని దర్శించుకున్న జాన్వీ**

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తన తల్లి, అతిలోకసుందరి శ్రీదేవి 61వ జయంతి సందర్భంగా.. ప్రతి ఏడాది తిరుపతిని సందర్శించే ఆచారాన్ని అనుసరిస్తూ మంగళవారం ఆమె శ్రీవారి దర్శనం చేసుకున్నారు. గతంలో శ్రీదేవి సైతం తిరుమల శ్రీనివాసుడిపై ఉన్న భక్తితో తన ప్రతి పుట్టిన రోజు నాడు తిరుమలకి వచ్చి దర్శనం చేసుకునేవారనే విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె కుమార్తె జాన్వీ కపూర్ ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు. తన మదర్ అనే కాకుండా.. తనకు వీలునప్పుడల్లా తిరుపతి ఆలయాన్ని జాన్వీ కపూర్ సందర్శిస్తూనే ఉన్నారు. తిరుమల చేరుకున్న జాన్వీ కపూర్ స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆ తర్వాత జాన్వీ కపూర్ స్వామివారికి షాష్టాంగ నమస్కారం చేశారు. అచ్చమైన తెలుగమ్మాయిలా పట్టుచీరలో కనిపించి అందరినీ ఆకట్టుకున్నారు జాన్వీ. పక్కనే జాన్వీ స్నేహితుడు, సన్నిహితుడైన శిఖర్ పహారియా కూడా ఉన్నారు. ఇక తన తల్లికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఇన్‌స్టాలో ఆమె ఒక పోస్ట్ చేశారు. ఇందులో తిరుపతి మెట్లు, తల్లితో తన చిన్నప్పటి ఫొటో, తాను చీరలో ఉన్న ఫొటోలను షేర్ చేశారు. హ్యాపీ బర్త్ డే అమ్మా. ఐ లవ్యూ అని జాన్వీ ఈ పోస్ట్‌లో పేర్కొన్నారు. తిరుమల కొండతో పాటు.. తాను చీర కడితే తన తల్లి శ్రీదేవికి చాలా ఇష్టమని జాన్వీ కపూర్ గతంలో పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. జాన్వీ కపూర్ సినిమాల విషయానికి వస్తే.. 'దేవర'సినిమాలో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్న జాన్వీకి వరుస అవకాశాలు వరిస్తున్నట్లుగా తెలుస్తోంది. 'దేవర' సినిమా సెట్స్‌పై ఉండగానే.. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, బుచ్చిబాబు సానా ప్రాజెక్ట్‌లో ఆమె సెలక్ట్ అయింది. ఈ మూవీ ఇటీవలే పూజలను కూడా జరుపుకుంది. అలాగే యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన ఆమె చేస్తున్న 'దేవర' సినిమా రెండు పార్ట్‌లుగా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. ఎన్టీఆర్ , రామ్ చరణ్ సినిమాలే కాకుం డా.. మరో రెండు మూడు ఆఫర్లు కూడా ఆమెకు వచ్చినట్లుగా తెలుస్తోంది. మరో వైపు కోలీవుడ్‌లోనూ ఆమె ఎంట్రీ ఇవ్వబోతున్నట్లుగా ఈ మధ్య వార్తలు వైరల్ అవుతున్నాయి.











# ఓటిటిలోకి త్వరలోనే కల్కి 2898 ఏడీ'

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త జోష్ నింపుతోంది. ఆగస్టు 23 నుంచి ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారం కానున్నట్లు తెలుస్తోంది. దీని హిందీ వెర్షన్ మాత్రం అదే తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుందనే వార్తలు వైరల్ అవుతున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. కురుక్షేత్రం తర్వాత ఆరు వేల ఏళ్లకు మొదలయ్యే కథ ఇది. భూమిపై తొలి నగరంగా పురాణాలు చెబుతున్న కాశీ, అప్పటికి చివరి నగరంగా మిగిలి ఉంటుంది. భూమిపై ఉన్న అన్ని వనరులను పీల్చేసి స్వర్గంలాంటి కాంప్లెక్స్‌ని నిర్మించి పాలిస్తుంటాడు సుప్రీం యాస్కిన్ (కమల్‌హాసన్). కాశీలో బౌంటీ ఫైటర్ అయిన భైరవ (ప్రభాస్) యూనిట్స్‌ని సంపాదించి కాంప్లెక్స్‌కి వెళ్లి అక్కడ స్థిరపడిపోవాలనే ప్రయత్నాల్లో ఉంటాడు. సుప్రీం యాస్కిన్ తలపెట్టిన ప్రాజెక్ట్ కె కోసం, కాంప్లెక్స్ సైన్యం కాశీకి వచ్చి గర్భం దాల్చే అవకాశాలున్న అమ్మాయిల్ని కొనుగోలు చేసుకుని వెళుతూ ఉంటుంది. అలా ఎంతోమంది అమ్మాయిల్ని ప్రాజెక్ట్–కె కోసం గర్భవతుల్ని చేసి, వారి నుంచి సీరమ్ సేకరిస్తూ ప్రయోగాలు చేపడుతుంటారు. అలా సుమతి (దీపికా పదుకొణె) కాంప్లెక్స్‌లో చిక్కుకుపోయి గర్భం దాలుస్తుంది. మరోవైపు రేపటి కోసం అంటూ శంబల ప్రజలు ఎన్నో త్యాగాలు చేస్తూ ఓ తల్లి కోసం ఎదురు చూస్తుంటారు. ఆ తల్లి సుమతి అని నమ్ముతారు. మరి ఆమెని కాంప్లెక్స్ ప్రయోగాల నుంచి ఎవరు కాపాడారు? చిరంజీవి అయిన అశ్వత్థామకీ, భైరవకీ సంబంధం ఏమిటి?సుప్రీం యాస్కిన్ ప్రాజెక్ట్ – కె లక్ష్యమేమిటి?అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written